# గోపాలం ప్రేమకథ

గోపాలంకి పిచ్చి పట్టుకుంది. పిచ్చంటే ఆ టైపు పిచ్చికాదు. ప్రేమ పిచ్చి. అందమైన అమ్మాయిని వెతికి మరీ అర్జంటుగా ప్రేమించాలని డిసైడ్ చేసుకున్నాడు. అందుకు బలమైన కారణం వుంది.

ముక్కోటి దేవతలకు మొక్కుగా మొక్కుగా తల్లిదండ్రులకి కలిగిన ఏకైకసంతానం మన గోపాలం. అంతవరకు బాగానే వుంది. అయితే గోపాలంకి ఓ తాతయ్య ఉన్నాడు. అతని, మనవడికి పెళ్లి చెయ్యండర్రా" అంటూ ఓ కోరిక కోరాడు తన కొడుకుని. ఆ కొడుకు తండ్రి కోరికని తన తనయుడు గోపాలం ముందుంచాడు.

ససేమిరా వీల్లేదన్నాడు గోపాలం.

"తాతయ్య కోసం ఎలాగైనా వీలు చూసుకోవాల్రా" అని బ్రతిమిలాడాడు తండ్రి.

తల్లి కూడా వంత పాడింది. కాస్త మెత్తబడ్డాడు.

"సర్సర్లే! డిగ్రీ కాస్త పూర్తవనీ!" అంటూ మాటిచ్చాడు.

'అయితే ఈ జన్మకి వాడిక పెళ్లి చేసుకోడు' అని నిట్టూర్చారు పేరెంట్స్. తాతయ్య కూడా చతికిలపడ్డాడు. గోపాలం మూడేళ్ళ డిగ్రీ కోర్సుని, పట్టువదలని స్టూడెంట్‌లా గత అయిదేళ్ళుగా పట్టుకుని వేళ్ళాడ్తూనే ఉన్నాడు మరి. ఇంకెప్పటికి పాసవుతాడో, పెళ్ళెప్పుడు చేసుకుంటాడోనని వాళ్ళ బెంగ.

అయితే తాతయ్య రాసే 'రామకోటి' ఫలమో, లేక గోపాలం అదృష్ట బలమోగానీ ...నొక సప్లమెంటరీ వేళ డిగ్రీ పాసైపోయాడతను.

ఇకనేం ఇంట్లోవాళ్ళు మహదానందపడిపోతూ పెళ్ళి ప్రయత్నాలు మొదలెట్టారు.

ఆ విషయం తెలిసి మనవాడు. 'ఉద్యోగం వస్తేగానీ పెళ్ళి మాటెత్తేది లేదని' తేల్చి ...్రశాడు.

తల్లిదండ్రులు చేసేదేం లేక నోరు నొక్కుకున్నారు. ముసలోడి మాట ఖాతరు ...య్యటం లేదంటూ పాపం తాతయ్య కళ్ళనీరొత్తుకున్నాడు.

అయినా విన్లేదతను. మొండిపట్టు విడవనూలేదు. కొంతకాలం గడిచింది.

గవర్నమెంటు నూకలు బాకీ వున్నాయేమో గోపాలంకి. ప్రయత్నాలు చేయగా ...గా, అతని తండ్రి పరపతితో ఎలాగైతేనేం ఉద్యోగానికి సరిపడా డబ్బుని తూకం వేసి ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్‌లో క్లరికల్ పోస్ట్ సంపాయించుకున్నాడు.

అప్పటి వరకూ 'కృష్ణారామా' అంటూ వార్ధక్య కాలాన్ని నెట్టుకొచ్చిన తాతయ్య. ...పాలం ఉద్యోగంలో చేరిన ఉత్తరక్షణం... మనవడ్ని పట్టుకుని నిలదీసాడు.

"ఒరేయ్ గోపీ! నేను హరీ మనక ముందే పెళ్ళి కాస్త చేస్కోరా, కళ్ళారా చూస్తాను."

"నీకు కళ్ళు సరిగా కన్పించవు కదా తాతీ! కళ్ళారా ఎలా చూస్తావ్?" అనడిగాడు ...పాలం.

మరో సమయంలోనైతే మనవడి సరదా మాటలకి నవ్వుకునేవాడు. కానీ ఈసారలా ...ండా గుంభనంగా ఉండిపోయాడు.

"నీవన్నట్లే అన్నీ జరిగిపోయాయి కదరా. డిగ్రీ పూర్తయింది. ఉద్యోగం వచ్చింది. ...అడ్డేంట్రా పెళ్ళి చేసుకోక?" అని సీరియస్‌గా అడిగాడు.

గోపాలంకేమో 'ప్రేమించి పెళ్ళి చేసుకోవాలని' వుంది. ఆ కోరిక ఎప్పటినుండో ...ంగా నాటుకుపోయిందతని మనసులో ఒకరకంగా ఇదే కారణంతో వాళ్ళు పెళ్ళి చేస్తానంటే ...యిదా వేస్తూ వస్తున్నాడతను.

అందుకని తన మనసులోని మాట తాతయ్యకి చెప్పాడు. అదివిని బుగ్గ ...క్కుకున్నాడు తాతయ్య.

ఒక ఆర్నెల్లు గడువడిగాడు. 'పిదపకాలం' అనుకుంటూ ఒప్పుకున్నాడు.

ఈలోగా ఎవర్నయినా ప్రేమించావా సరే, లేదంటే మేం చూసిన సంబంధం ...కోవాలని కరాఖండిగా చెప్పేశాడు కూడా.

"సరే." నంటూ బుద్ధిగా తలూపాడు గోపాలం. ఇంకేం మనవాడు అలా ప్రేమ ...లో పడ్డాడు.

* * *

ప్రేమించాలి. ప్రేమించాలి. అనే ఉబలాటం రోజు రోజుకీ రెట్టింపవసాగిం గోపాలంలో. నెల్రోజులు ఇట్టే గడిచిపోయాయి. ప్రేమ పథకం మాత్రం ఓ కొలిక్కి రాలేకపోయింది.

ఎలా మొదలెట్టాలా అని తెగ ఆలోచిస్తూనే వున్నాడతను.

ఓ రోజు వీక్లీ మాగజైన్ తిరగేస్తుంటే అతని బుర్రలో బ్రహ్మాండమైన ఆలోచనొక (అతని దృష్టిలో) ఫ్లాష్‌లా మెరిసింది. గురుడు మహదానంద పడిపోయాడు. ముందు ప్రేమలే రాయటంతో తన లవ్ స్టార్ట్ చేయాలనుకున్నాడు. స్వయంగా అమ్మాయికి ప్రేమలేఖ అందిం ధైర్యం లేక, లవ్ లెటర్‌ని అమ్మాయికి పోస్టు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇది చా వెరయిటీ అయిడియా అన్పించిందతనికి.

కలం కాగితం పట్టి, ఆలోచించి కాగితాలు చించి మరీ ఓ ప్రేమలేఖ తయా చేసాడు.

ఆ మ్యాగజైన్‌లో కన్పించిన కుమారి సో అండ్ సో రచయిత్రి అడ్రస్‌కి ఆ లవ్‌లెట తోసేశాడు.

దాన్ని అలా పంపాడో లేదో మరుక్షణం పోస్ట్‌కోసం ఎదురుచూడసాగాడు. గోపా టెన్షన్ చెప్పనలవి కాదు. ఓ వారం పది రోజులు ఇట్టే గడిచిపోయాయి.

అతని పేరు మీద, ఆ రైటర్ నుండి లెటర్ రానే వచ్చింది. దడ దడమంటు గుండెల్తో... చేతులు వణుకుతుంటే, కవర్ చించి ఆమె రాసిన లెటర్ చదవసాగాడు.

దాని సారాంశమేమిటంటే-

"మీరు పంపిన ప్రేమలేఖా 'రచన' నచ్చలేదు. 'శైలి' అస్సలు బాహోలే స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరు జతపరచకపోయినా, మీ మీద జాలి తిరుగుటపాలో పంపుతున్నాను. మరో విషయం చెప్పటం మరిచాను. ఈసారి లెటర్ ఎవ వ్రాసినా 'హామీ పత్రం' జతపర్చడం మర్చిపోకండేం".

ఆ ఉత్తరం చదివి అవాక్కయిపోయాడు గోపాలం.

* * *

ఇలా ముక్కూ మొహం తెలియని వాళ్ళకి ఉత్తరం రాసి ప్రేమించేయడం కం అందమైన అమ్మాయిని వెతికి స్వయంగా ప్రేమలేఖ అందించడం బెటరనుకున్నాడు.

ఈసారి 'ప్రేమలేఖ' ని పంపడంలో కాకుండా, రాయడంలో డిఫరెంట్ పోకడ కన్పించేలా జాగ్రత్తపడాలనుకున్నాడు. అందుకని తెలుగు ప్రేమలేఖ రాయడం రొటీన్ భావించి, ఇంగ్లీషులో లవ్‌లెటర్ రాసాడు. రాసుకున్న ఆ లెటర్‌ని మళ్ళీ మళ్ళీ చదువుకుంటు బోల్డాశ్చర్యం కల్గింది గోపాలంకి.

"ఇంగ్లీష్ ఇంతబాగా రాయగలనా?" అని మురిసి పోయాడు కూడా.

ఆ సంబరం నుంచి తేరుకున్నాక, ప్రేమలేఖ పట్టుకొని బైక్ స్టార్ట్ చేసి ఊరి పడ్డాడతను.

తలవంచుకుని వెళుతూ ఓ అందమైన యువతి కన్పించిందతనికి. కాసేపు ఆమెవెంట ఫాలో అయ్యాడు. కొంచెం దూరం వెళ్ళాక ఆమె అనుమానంగా తలెత్తి తనవంక చూసినపుడు ఎలాంటి బెరుకు లేకుండా, "ఐయామ్ గోపాలం..." అని చెబుతూ ఆ అమ్మాయి నోరు తెరిచి ఏదో అనేలోగా, కవరు ఆమె చేతిలో పెట్టేసి బైక్ స్టార్ట్ చేసి వెళ్ళిపోయాడు.

గతానుభవనం దృష్ట్యా ఈసారి సెల్ఫ్ అడ్రస్‌గల కవరు జతపరిచాడు. ఓవారం గడిచాక, అతను ఎదురుచూసినట్లు లెటర్ వచ్చింది, గబగబా చించి ఆతృతగా చదివాడు.

ఆ లెటర్లోని మ్యాటరేంటంటే-

"మీ హాండ్ 'రైటింగ్' బావుంది. కానీ 'గ్రామర్'లో చాలా వీక్‌గా ఉన్నట్లున్నారు. 'ట్యూషన్' పెట్టించుకోండి. మెరుగవుతారు. లవ్ లెటర్లో అడుగడుగునా 'తప్పులు' దొర్లాయి. మా కాన్వెంట్ స్కూల్ పిల్లలు 'లీవ్ లెటర్' ఇంతకంటే బాగా రాయగలరు. సో, గ్రామర్ పర్‌ఫెక్ట్ అయ్యాక లవ్‌లెటర్ రాయడం ట్రై చేయండి".

ఆ యువతి కాన్వెంట్ స్కూల్ టీచరని గ్రహించి గతుక్కుమన్నాడు గోపాలం. అతని కళ్ళు బైర్లు కమ్మాయి.

❋ ❋ ❋

ఆ పథకం కూడా బెడిసి కొట్టడంతో ఏం చేయాలో పాలుపోలేదతనికి.

కాలేజీల్లో పాఠాల్తోపాటుగా ప్రేమ పాఠాలు కూడా చెబితే ఎంత బాగుండు? ఇపుడు ఈ తిప్పలన్నీ తప్పేవికదా! అని వాపోయాడు.

ఈ ప్రేమలేఖలు వగైరాలు తన ప్రేమకి సరిపడేలా లేవని మరొక ఆలోచన చేసాడు.

'ఈసారి అలాకాదు. అమ్మాయి వెంటపడాలి. లవ్వులో పడేయాలి. లేదంటే డైరెక్టుగా ఆ అమ్మాయినే అడగాలి. తనని లవ్వాడమని' అనుకొన్నాడు.

అలా అనుకొని బైక్ స్టార్ట్ చేసి ఇంట్లోంచి బయటపడ్డాడో లేదో సన్నీ మీద దూసుకుపోతున్న ఓ లవ్‌లీగాళ్ తారసపడిందతనికి.

'ఆహా! ఏమి నా భాగ్యమని' మురిసిపోతూ సన్నీ వెంట స్ప్లెండర్‌ని పరుగెత్తించాడు. ఆ అమ్మాయి టైప్ ఇన్‌స్టిట్యూట్ దగ్గర ఆగింది. బండిని ఓ పక్కగా వుంచి అందులోకి వెళ్ళింది.

బైక్‌ని దూరంగా ఆపి, ఆ అమ్మాయి కోసం వెయిట్ చేసాడు. గంట గడిచాక, చేతిలో టైప్ కాగితాల్తో బయటపడిందా అమ్మాయి.

అర్థమైందతనికి. ఆ అమ్మాయి టైప్ నేర్చుకుంటోందని, వెంటనే బైక్‌ని వెనక్కి పోనిచ్చాడు.

రోజూ అదే సమయానికి ఆమె వెంట పడసాగాడు. ఇన్‌స్టిట్యూట్ నుండి ఇంటికి, ఇంటి నుండి ఇన్‌స్టిట్యూట్‌కి ఫాలో అవడం ఓ డ్యూటీ అయిపోయిందతనికి.

ఆ అమ్మాయి నవ్వితే నవ్వడం, తనను చూస్తే ప్రేమగా తనూ చూడ్డం అలవాటు చేసుకున్నాడు. డైరెక్ట్‌గా అప్రోచ్ అవాలంటే ధైర్యం చాలడం లేదతనికి.

ఒకరోజు.. ఇన్‌స్టిట్యూట్ నుండి ఎప్పుడూ ఇంటికి వెళ్ళే దారిలో కాకుండా సన్నీని మరోవైపు మళ్లించిందా అమ్మాయి. గోపాలం కూడా వెంట స్ప్లెండర్‌ని కదిలించాడు.

ఆ సన్నీ రోటరీ పార్క్ ముందర ఆగింది. తనూ ఆపాడు. అమెని చూసీ చూడనట్టే వ్యవహరించసాగాడు.

"హాయ్!" అంటూ పలకరించింది.

ఆ పలకరింపుకి అచ్చెరువొందాడు గోపాలం.

"హలో!" అన్నాడు బదులుగా.

"రండి. అలా పార్క్‌లోకి వెళ్ళి మాట్లాడుకుందాం." అంది లాక్ చేస్తూ.

'కలా, నిజమా?' అని కలవరపడ్డాడు. గాలిలో తేలుతూ ఆ అమ్మాయి వెనుక నడిచాడు.

అందమైన చెట్ల దగ్గరకు వెళ్ళాక, "ఇక్కడ కూర్చుందాం" అంది.

తలూపాడు. ఇద్దరూ కూర్చున్నారక్కడ.

"చెప్పండి. నెల్రోజుల్నుండి అబ్జర్వ్ చేస్తున్నాను. ఎందుకని నా వెంటపడి తిరుగుతున్నారు?" అని అడిగింది చిర్నవ్వుతో.

"మీరు చాలా బావుంటారండీ!" అన్నాడు.

"ప్రతి అబ్బాయీ, అమ్మాయితో అనే రొటీన్ డైలాగులివేకదా!"

"అలా అని కాదు. మీరు నాకు నచ్చారు."

"దాందేముంది, ఈ పార్క్ అంటే నాకెంతో ఇష్టం. ఇక్కడి గార్డెన్ చాలా బాగా నచ్చుతుంది నాకు" అంటూ భుజాలెగరేసింది.

అమ్మాయి గడుసైనది. అనుకున్నాడు మనసులో. పైకి మాత్రం "మిమ్మల్ని ప్రేమిస్తున్నాను". అన్నాడు చూపులు నేలకి వాలుస్తూ.

" ఆ ప్రేమించి..." అనడిగింది.

"పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాను." అన్నాడు.

"నాకేం అభ్యంతరంలేదు. బట్ ఒక కండిషన్..."

ఆమె ఇంత ఫాస్ట్‌గా 'ఎస్' అంటుందని కలలోనైనా కలగనలేదు. అందుకని నమ్మలేకపోయాడు గోపాలం తలెత్తి అపనమ్మకంగా అమె వంక చూసాడు.

క్షణమాగి, "చెప్పండి, ఎలాంటి ప్రేమ పరీక్షకైనా నేను సిద్ధం" అన్నాడు స్థిరంగా.

"ప్రేమ పరీక్షేంకాదు.. నా గురించి, నా కుటుంబం గురించి ముందు మీకు తెలియచేద్దామని నా ఆలోచన."

"ఇంతేకదా! దాందేముంది చెప్పండి." అన్నాడు హుషారుగా.

"నాకు నాన్న లేడు. అమ్మకి అనారోగ్యం. చదువుకుంటున్న ఇద్దరు చెల్లెళ్ళు, ఒ తమ్ముడు ఉన్నారు. వాళ్ళకి పెద్ద దిక్కు నేనే! వాళ్ల పోషణ భారం కూడా నాదే! ప్రైవేట్ జా చేస్తూ టైప్ నేర్చుకుంటున్నాను. మన పెళ్ళవుతే నా కుటుంబ బాధ్యత మీరే స్వీకరించా వుంటుంది. అందుకు మీరు సిద్ధపడితే... నేను కూడా మిమ్మల్ని ప్రేమించడానికి, పె చేసుకోవడానికి.. రెడీ." అంది.

గతుక్కుమన్నాడు గోపాలం. ఆమె మాటలు చేదుగా తోచాయతనికి నచ్చి ప్రేమించి పెళ్ళి చేసుకోవాలి గానీ కుటుంబ భారాలు, మోయడాలు అంటే ఎలా? నచ్చలేదతని మౌనంగా ఉండిపోయాడు.

"మాట్లాడరేం?" రెట్టించి అడిగింది.

ఇబ్బందిగా కదిలాడు.

"మీ వాళ్ళ బాధ్యతని స్వీకరించడం నావల్ల కాదు. ఐ యామ్ సారీ!" అంటు దిగ్గున లేచి నిలబడ్డాడు.

ఆమె పిలుస్తున్నా విన్పించుకోకుండా వెనుదిరిగి అక్కడినుండి విసురు వెళ్ళిపోయాడు. ఆ అమ్మాయి కూడా అతని వెంట కదిలింది.

పార్క్ గేటు దాటి బయటకు వచ్చేసరికి, బైక్ కిక్ కొడ్తూ గోపాలం కన్పించాడామె బైక్ మొరాయిస్తున్నట్లుంది. ఎంతకీ స్టార్ట్ కావడంలేదు.

సన్నీవైపు నడవబోయిన ఆ అమ్మాయి అది గమనించి అతని చెంతకి వచ్చిం

ఆమె అలా దగ్గరకు రావడం నచ్చలేదు గోపాలంకి ఎంత త్వరగా ఆమె వదిలించుకుంటే అంత మంచిదని భావించాడు. ఎంత కిక్ కొట్టినా బండి స్టార్టవడంలేదు విసుగేసింది.

గోపాలం వాలకాన్ని గమనించి ఆ అమ్మాయి అందికదా "నా ఉనికి మీకిప్పుడు భరించలేని విధంగా ఉందని నాకు తెలుసు. విడిపోతూ మీకొక నిజం చెప్పాలని ఇంతక్రిత మిమ్మల్ని ఆగమని పిలిచాను. మీరు పట్టించుకోలేదు. పోనీ ఇల్లాగైనా కలిసారు" అని.

ముఖం మరోవైపు తిప్పుకున్నా ఆమె మాటల్ని జాగ్రత్తగానే వింటున్నాడతను. కి కొట్టకుండా ఆగిన కాలే చెబుతోందా విషయం.

"ఇంత క్రితం నేను చెప్పిన విషయాలన్నీ ట్రాష్! మా డాడీ బ్యాంక్ ఆఫీస అన్నయ్య జాబ్ చేస్తున్నాడు. మీ అంతరంగం తెల్సుకుందామని నేనా నాటకం ఆడాను. గురించి, నా వ్యక్తిత్వం గురించి, కనీసం నా బయోడేటా మీగ్గానీ, మీ బయోడేటా నాగ్గా తెలియకుండానే లవ్వులో పడ్డానని మీరనడం రియల్లీ సిల్లీ.." అంటూ ఆడిగింది.

ఒక్కసారిగా అదిరిపడ్డాడతను.

ఆ అమ్మాయి చెప్పసాగింది మళ్ళీ.

"మీరే కాదు. ఈ కాలంలో మగవాళ్లంతా ఎర్రగా, బుర్రగా అందంగా అమ్మాం

కనబడగానే ప్రేమంటూ వెంటపడడం సినిమాలా ఓ ఫ్యాషనైపోయింది. మీకు నేను కావాలి గానీ నా బాధ్యతలు అక్కర్లేదు. చూడండి మీదెంత స్వార్థమో! నిజమైన ప్రేమికులైతే త్యాగాన్ని కోరాలి. అంటే మీది ఉత్తుత్తి ప్రేమ. ప్రేమ అనేకంటే నా మీద వ్యామోహం అంటే బాగుంటుంది. కనీసం మాటవరసకైనా నా వాళ్ళ బాధ్యతని స్వీకరిస్తానని మీరు అనలేకపోయారు. అంటే సాటి మనిషిని ఆదరించే కనీస మానవత్వమైనా మీలో లేదన్నట్టేగా! స్వచ్ఛమైన హృదయం, మంచి మనస్సు లేని మీరు, మీలాంటి వాళ్ళు ప్రేమకి అనర్హులు". కాస్త ఆవేశం ధ్వనించిందా అమ్మాయి మాటల్లో.

తెల్లబోయి వింటున్న గోపాలం సిగ్గుతో తలదించుకున్నాడు.

ఒక్కక్షణం ఊపిరి పీల్చుకుని శాంతంగా అంది.

"నా మాటలు మీలో కించిత్ మార్పునైనా తెస్తే లవ్వంటూ మరో అమ్మాయి వెంటపడకండి. పెద్దలు చూసిన సంబంధం చేసుకోండి. ప్రేమించి పెళ్ళాడ్డం కాదు. పెళ్ళాడిన అమ్మాయినే మనస్ఫూర్తిగా ప్రేమించడం నేర్చుకోండి. వస్తా! గుడ్‌బై!" అంటూ అతని వైపైనా చూడకుండా, గబగబా వెళ్ళి సన్నీ స్టార్ట్ చేసి వెళ్ళిపోయిందక్కడినుండి.

నిశ్చేష్టుడైపోయిన గోపాలం వాస్తవాన్ని ఆలోచించడం ప్రారంభించాడు. అతడిలోని ప్రేమమత్తు క్రమక్రమంగా దిగసాగింది.

ముగింపు చెప్పడానికేముంది?

ఆ అమ్మాయి ఇచ్చిన షాక్ గోపాలం విషయంలో భాగానే పన్చేసింది. ప్రేమించి పెళ్ళి చేసుకోవాలన్న ఆలోచన మనసులోంచి తుడిచేసుకున్నాడు. పెళ్ళి చేసుకొని భార్యని ప్రేమించాలని నిశ్చయించుకున్నాడు.

తాతయ్యకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. సంబంధం చూసి ఖాయం చేయమని!

(నవంబర్, 2001)

❖